GHMC hmda Growing Global TS-bPASS
MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణ దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
గురువారం 18 -9-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్




- మూడు రోజులుగా స్తంభించిన ఇంటర్‌నెట్ సేవలు
- రామాంతాపూర్‌లో షార్ట్ సర్క్యూట్‌తో సమస్యలు
- మూగబోయిన టీవీలు.. వర్క్‌ఫ్రం హోం చేస్తున్న ఉద్యోగులకు తిప్పలు

2లో

## ఇక చింతల్లేకుండా విధులు

చార్మినార్, సెప్టెంబర్ 17 ః నగర పోలీస్ వ్యవస్థలో వివిధ విభాగాల్లో విధులు కొనసాగిస్తున్న సిబ్బందికి అనువైన కేంద్రాన్ని నెలకొల్పి, విధుల్లో మరింత స్వేచ్ఛగా పని చేసేందుకు తగిన చర్యలు తీసుకున్నామని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. నగర పోలీస్ హెడ్ క్వార్టర్లో ఏర్పాటు చేసిన క్రష్ సెంటర్‌ను ఆయన బుధవారం ఇతర అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగర పోలీస్ వ్యవస్థలో మహిళా సిబ్బంది సేవలు ఘననీయంగా పెరిగినట్లు ఆయన తెలిపారు. బందోబస్తుతోపాటు ఇతర విధుల్లో మహిళా సిబ్బంది పాల్గొంటున్న క్రమంలో వారి చిన్నారుల పట్ల ఆందోళనలకు గురయ్యేవారని, విధులకు హాజరయ్యే సమయంలో చిన్నారులను ఎవరికి అప్పగించాలనే సంశయం వారిని మానసికంగా ఇబ్బందులకు గురి చేసేదని చెప్పారు. అలాంటి వారి సమస్యలను గుర్తించి విధుల్లో మరింత నిమగ్నమయ్యే విధంగా సిబ్బందికి పోలీస్ వ్యవస్థలో మొట్టమొదటిసారిగా క్రష్ సెంటర్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు.



# మళ్లీ కుమ్మేసింది

- నగరం జలదిగ్బంధం.. దంచికొట్టిన వర్షం
- రహదారులు జలమయం.. ప్రయాణికుల అవస్థలు
- కిలో మీటర్ల మేర స్తంభించిపోయిన వాహనాలు
- హెచ్‌సీయూలో అత్యధికంగా 12.6 సెం.మీ.లు

నగరంలో వరుణుడు బీభత్సం సృష్టించాడు. బుధవారం రాత్రి వర్షం దంచి కొట్టింది. దీంతో పలు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. రహదారులు నదులను తలపించాయి. ట్రాఫిక్ స్తంభించి వాహనాలు కిలో మీటర్ల మేర బారులు తీరాల్సిన దుస్థితి ఏర్పడింది. వాహనదారులు నర కం చూశారు. ముఖ్యంగా హెచ్‌సీయూ, మియాపూర్, బంజారాహిల్స్, లింగంపల్లి, గచ్చిబౌలీ, చందానగర్, హఫీజ్‌పేట్, ఫతేనగర్, ఆర్‌సీపురం, బీహెచ్‌ఈఎల్, కేపీహెచ్‌బీ, మూసాపేట తదితర ప్రాంతాల్లో వర్షం కుమ్మేసింది. అత్యధికంగా శేరిలింగంపల్లి సర్కిల్ హెచ్‌సీయూలో 12.6 సెం.మీ వర్షపాతం నమోదైంది. మియాపూర్‌లో 11.23 సెం.మీ వర్షం పాతం నమోదైనట్టు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. కాగా, ఏకధాటిగా కురిసిన భారీ వర్షానికి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సిటీ బస్టాప్‌లల్లో తడుస్తూ తీవ్ర నరకం చూశారు. ట్రాఫిక్ కారణంగా బస్సులు ఆలస్యంగా నడిచాయి. గమ్యస్థానాలకు చేరుకోవడానికి నగరవాసులు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. రోడ్లపై నీళ్లు నిల్వడంతో వాహనాలు నెమ్మదిగా సాగడంతో 10 నిమిషాల ప్రయాణం గంటకు పైగా పట్టిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేశారు.





## సెంట్రింగ్ డబ్బాలు ఎత్తుకెళ్తున్న ముఠా అరెస్ట్

అల్వాల్, సెప్టెంబర్ 17: సెంట్రింగ్ డబ్బాలు చోరీ చేస్తున్న దుండగులను అరెస్ట్ చేసినట్టు పేట్ బషీరాబాద్ ఏసీపీ బాల గంగిరెడ్డి వెల్లడించారు. బుధవారం అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో సీఐ ప్రశాంత్, డీఐ తిమ్మప్ప ఆధ్వర్యంలో నిందితులను ఆయన మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సెంట్రింగ్ బాక్సులు దొంగతనాలకు గురవుతున్నాయని వచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులు ఈ 17న నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు. నిందితులు జూబ్లీహిల్స్‌కు చెందిన చెత్త సేకరించే కత్తుల గోపాల్, కత్తుల సుధీర్, చోడి దుర్గచైతన్య, బంటి, చోడి మన్నారావు, గద్ద సాయివరుణ్, ఇనుము వ్యాపారులు మహమ్మద్ జహీరుద్దీన్, అద్నాన్ పాషాలుగా గుర్తించినట్లు చెప్పారు. కత్తుల గోపాల్, సుధీర్ చెత్త సేకరించుకుంటూ స్క్రాప్ వ్యాపారం చేస్తారని, అల్వాల్, పేట్ బషీరాబాద్ పీఎస్ పరిధిలో జీహెచ్ఎంసీ చెత్త సేకరించే వాహనంలో రాత్రి పూట ఇళ్ల నిర్మాణ ప్రదేశాల దగ్గర తిరుగుతూ సెంట్రింగ్ బాక్సులను దొంగతనం చేసి అమ్ముతూ వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తారని వెల్లడించారు. నేరస్తులను 3రోజుల పాటు వంద సీసీ కెమెరాల ఆధారంగా గుర్తించి, వారు ఉపయోగించిన జీహెచ్ఎంసీ చెత్త సేకరించే వాహనాన్ని జూబ్లీహిల్స్‌లో పట్టుకున్నట్లు తెలిపారు. ఓల్డ్ అల్వాల్ చౌరస్తా దగ్గర అనుమానాస్పదంగా తిరుగుతుండగా నిందితులను పట్టుకున్నట్లు చెప్పారు. వారి వద్ద నుండి దొంగతనానికి ఉపయోగించిన చెత్త సేకరించే వాహనం, 280 సెంట్రింగ్ బాక్సులు, 4 మొబైలు ఫోన్లు, రూ.3లక్షల నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

## నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యం పట్టివేత

**ఆరుగురి అరెస్ట్**

**రూ.4.50 లక్షల విలువ చేసే 88 మద్యం బాటిళ్లు స్వాధీనం**

నాన్‌డ్యూటీ పెయిడ్ మద్యాన్ని పట్టుకున్నారు. రంగారెడ్డి జిల్లా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ జీవన్‌కిరణ్ కథనం ప్రకారం..గ్రేటర్‌లో నాన్‌డ్యూటీపెయిడ్ లిక్కర్‌ను అరికట్టాలని ఆబ్కారీ ఈడీ షానవాజ్ ఖాసిం జారీచేసిన ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి నుంచి నగర శివారు ప్రాంతాల్లో వాహనాల తనిఖీలు నిర్వహించారు. పహాడీషరీఫ్ క్రాస్ రోడ్డులో గోవా, హర్యానా, మేఘాలయ ప్రాంతాల నుంచి వచ్చిన వాహనాల్లో రూ.4.50లక్షల విలువ చేసే 88 మద్యం బాటిళ్లు లభ్యమయ్యాయి. అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి నగరానికి మద్యం రవాణా చేస్తున్న ఆరుగురిని అరెస్టు చేసి, వారి వద్ద నుంచి ఎన్‌డీపీ లిక్కర్‌తో పాటు 3 కార్లను స్వాధీనం చేసుకున్నారు. కేసును సరూర్‌నగర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు.

# నెట్.. కట్

హైదరాబాద్ కేంద్రంగానే జిల్లాలకు ఇంటర్నెట్ సేవలు కొనసాగుతున్నాయి. విద్యుత్ ప్రమాదాల నేపథ్యంలో కలెక్టరేట్‌తోపాటు ప్రభుత్వ కార్యాలయాలు, పలు సంస్థలకు సంబంధించిన సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. వర్క్ ఫ్రం హోం చేస్తున్న ఐటీఉద్యోగులు, కార్యాలయాలు, వాణిజ్య కేంద్రాల్లో ఇంటర్‌నెట్ లేకపోవడంతో అవస్థలు పడ్డారు. కేబుల్ వైర్లు తెగిపోవడంతో పలుచోట్ల టీవీలు మూగబోయాయి. విద్యుత్ స్తంభాలకు అస్తవ్యస్తంగా ఏర్పాటు చేస్తున్న కేబుల్ వైర్లతో ప్రమాదాలు జరుగుతున్నాయి. హైదరాబాద్ నగరంలో మూడురోజుల క్రితం కేబుల్ వైర్ల వల్ల షార్ట్ సర్క్యూట్ జరిగి ఐదుగురు మృత్యువాతపడటంతో ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. విద్యుత్ శాఖ అధికారులు స్తంభాల కు ఉన్న వైర్లను తొలగించాలని నిర్ణయించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో కేబుల్ వైర్లను తొలగించేందుకు చర్యలు తీసుకుంటుండ గా..., త్వరలోనే అన్ని మునిసిపాలిటీల్లోనూ కేబుళ్లను కట్ చేయాలని నిర్ణయించారు. జిల్లాలో మొత్తం ఆరు మునిసిపాలిటీలు, 427 గ్రామ పంచాయతీలున్నాయి. అయితే అధికారులు యుద్ధప్రాతిపదికన కేబుల్ వైర్లను కట్‌చేస్తే ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదురువుతాయని పలువురు అంటున్నారు. ప్రభుత్వ నిర్ణయం నేపథ్యం లో అధికారుల సూచనలమేరకు కేబుల్ సేవలన్నీ కూడా సింగిల్ కేబుల్ (ఒకే కేబుల్‌లో అన్ని సంస్థలకు చెందిన కనెక్షన్లు) ద్వారా అందించేందుకు ఏర్పాట్లపై టీవీ, ఇంటర్‌నెట్ సర్వీస్ ప్రొవైడర్ అసోసియేషన్ సన్నాహాలు చేస్తోంది. జిల్లాలో గతంలో దాదాపు 70వేల కేబుల్ కనెక్షన్లు ఉండేవి. ఎయిర్‌టెల్, జియో, వీడియోకాన్, తదితర డిష్‌నెట్ ద్వారా కేబుల్ రావడంతో... ప్రస్తుతం జిల్లావ్యాప్తంగా దాదాపు 45వేల వరకు టీ వీ కేబుల్ కనెక్షన్లు ఉన్నాయి. అదేవిధంగా జిల్లాలో 2వేలకు పైగా పలు సంస్థలకు చెందిన ఇంటర్‌నెట్ కనెక్షన్లు ఉన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో దాదాపు 2.50లక్షల వరకు టీవీ కేబుళ్లు, ఐదువేలకు పైగా ఇంటర్‌నెట్ కనెక్షన్లున్నాయి. సాధారణంగా టీవీ కేబుల్‌తోపాటు ఇంటర్‌నెట్ కేబుళ్లకు కూడా విద్యుత్‌స్తంభాలు ఉన్నాయి. వీటిని కట్‌చేస్తే పలువురికి టీవీతోపాటు ఇంటర్‌నెట్ కనెక్షన్ సౌక ర్యం లేకుండా పోతోంది. దీంతో ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడాల్సి వస్తుంది. 30 ఏళ్ల నుంచి ఉన్న కేబుల్ వ్యవస్థను రోజుల వ్యవధిలో మార్చడం కష్టమని అధికారులకు వివరించారు. ఈనేపథ్యంలో టీవీ, ఇంటర్‌నెట్ సర్వీస్ ప్రొవైడర్లు ప్రత్యామ్నాయ ఏర్పాట్లపై దృష్టి కేంద్రీకరించారు. ఉన్న ఫలంగా కేబుళ్లను తొలగించవద్దని, సింగిల్ కేబుల్ ద్వారా సౌకర్యం కల్పిస్తామని నిర్ణయించారు. జిల్లాలో టీవీ కేబుల్‌తోపాటు ఇంటర్‌నెట్ కేబుల్స్ కూడా విద్యుత్ స్తంభాల ద్వారా ఏర్పాటు చేశారు. మునిసిపాలిటీల్లో కేబుల్ కనెక్షన్లతోపాటు ఇంటర్‌నెట్ కేబుల్స్‌ను విద్యుత్‌స్తంభాలకు వేలాడదీస్తుంటారు. ఆపరేటర్లు ఇష్టారీతిన వీటిని స్తంభాలకు వేలాడదీస్తుండటంతో విద్యుత్ సమస్యలు తలెత్తినప్పుడు స్తంభం ఎక్కేందుకు తీవ్రంగా ఇబ్బందులు పడాల్సి వస్తుందని విద్యుత్ శాఖ సిబ్బంది నుంచి ఫిర్యాదులు అందుతుంటాయి. తక్కువ ఎత్తులో తీగలను వేలాడదీస్తుండటంతో భారీ వాహనాలకు తగిలి తరుచూ ఇవి తెగిపడిపోవడం, కిందకు జారడంతో ద్విచక్ర వాహనదారుల, పాదచారులు ప్రమాదాలకు గురవుతుంటారు. కట్టలుగా కేబుల్ వైర్లను స్తంభాలకు కడుతుండటంతో షార్ట్ సర్క్యూట్ అయ్యే ప్రమాదం ఉంది. కేబుల్ వైర్లను విద్యుత్‌స్తంభాలకు క్రమపద్ధతిలో అమర్చుకోవాలని విద్యుత్ శాఖ చెబుతున్నా.., ఇప్పటివరకు పెడచెవిన పెట్టిన కేబుల్ ఆపరేటర్లకు ఆ శాఖ ఝలక్ ఇచ్చింది. ఈ క్రమంలో మునిసిపాలిటీల్లో స్తంభాలకు వేలాడదీసిన వైర్లను ముందస్తు సమాచారం ఇవ్వకుండా తొలగించాలని ఆదేశాలు జారీచేసింది. ఈ నేపథ్యంలో కేబుల్ వైర్లను కత్తిరించేందుకు సిద్ధమవుతున్నారు. భువనగిరి పట్టణంలో బొమ్మాయిపల్లి చౌరస్తా నుంచి రైల్వేస్టేషన్ వరకు విద్యుత్ వ్యవస్థను పూర్తిగా మార్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

## నిలోఫర్‌లో పురుగుల అన్నం

**రోగులకు ఇచ్చే ఆహారం నాసిరకం**

ప్రభుత్వ దవాఖానల్లో రోగులకు అందిస్తున్న నాసిరకం డైట్ వ్యవహారం కలకలం రేపుతోంది. ఉస్మానియా, గాంధీ, నిలోఫర్ దవాఖానల్లో నాణ్యత లేని డైట్ అందిస్తున్నట్లు వచ్చిన ఫిర్యాదులపై ఎఫ్ఎస్ఎస్ఏఐ(ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా)అధికారులు దాడులు జరపగా తాజాగా నిలోఫర్ దవాఖానలో రోగులకు అందించిన అన్నంలో పురుగులు బయటపడ్డాయి. నిలోఫర్ దవాఖానలోని యూనిట్-3 వార్డులో చికిత్స పొందుతున్న రోగికి బుధవారం మధ్యాహ్నం రోజువారీగానే భోజనం అందించారు. అన్నంలో పురుగు దర్శనమిచ్చింది. దీంతో సదరు రోగి పురుగులు వచ్చిన అన్నాన్ని వార్డులో ఉన్న సిస్టర్‌కు చూపించారు. దవాఖానలో రోగులకు వడ్డించే ఆహారంలో తరచూ పురుగులు వస్తున్నాయని దీనిపై వార్డుల్లో ఉన్న సిబ్బందికి ఫిర్యాదు చేసినా ఫలితం లేదని రోగులు వాపోతున్నారు. భోజనం వడ్డించే వారిని ప్రశ్నిస్తే అవి బియ్యంలోని పురుగులే ఏమి కాదు, తినండి, మీ ఇళ్లలో రావా అంటున్నారని రోగులు మండిపడుతున్నారు. చికిత్స కోసం వచ్చినం, వాళ్లతో, వీళ్లతో గొడవలు ఎందుకుని మిన్నకుండా ఉంటూ, వీలైతే బయట నుంచి భోజనం తెచుకుంటున్నట్లు రోగి సహాయకులు చెబుతున్నారు. గత్యంతరం లేని రోగులు చేసేది లేక అక్కడ లభించే నాసిరకం ఆహారాన్నే తీసుకుంటున్నట్లు రోగి సహాయకులు చెబుతున్నారు. అంతేకాకుండా రోగులకు అందించే డైట్‌లో కోత విధించడమే కాకుండా నాణ్యత లేని ఆహార పదార్థాలు అందిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొన్ని రోజులుగా నిలోఫర్‌లో డైటీషియన్ పోస్టు ఖాళీగా ఉండడంతో రోగులకు అందిస్తున్న డైట్ నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది.



# గన్ పార్క్ లో హైదరాబాద్ విముక్తి దినోత్సవంలో పాల్గొన్న టిఆర్ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి

నిజాం నిరంకుశ పాలనలో అసువులు బాసిన వారికి నివాళులు ? కోలిపాక లక్ష్మణ్

**హైదరాబాద్, సెప్టెంబర్ 17(క్రైమ్ మిర్రర్):** నిజాం నిరంకుశ పాలనలో ఎంతో మంది అమాయకులు చిత్రహింసలకు, హత్యలకు, స్త్రీలపై అత్యాచారాలు అమాయక ప్రజలను బానిసలుగా మగ్గిన బహుజనులు విసిగి వేసారిన బహుజనులు పెత్తందారీ వ్యవస్థకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేసిన వారిని అనిచివేయడం ఇలా అనేక ఘోరలకు పాల్పడటం చేత ప్రజల్లో నిజాం ప్రభుత్వంపై వ్యతిరేకత రావడం కేంద్ర ప్రభుత్వం 1948 సెప్టెంబరు 13న భారత సైన్యం ఆపరేషన్ పోలో పేరిట హైదరాబాద్ సంస్థానాన్ని ముట్టడించింది. దీనికి పోలీస్ యాక్షన్ అనే పేరు పెట్టారు. ఆ తర్వాత సెప్టెంబరు 17న నిజాం నవాబు లొంగుబాటు ప్రకటన చేశారు. ఈ విధంగా హైదరాబాద్ వాసులకు స్వాతంత్ర్యం వచ్చిందని రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు గుర్తుచేశారు. హైదరాబాద్ అసెంబ్లీ గన్ పార్క్ దగ్గర అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి హైదరాబాద్ విముక్తి దినోత్సవం బుధవారం జరుపుకున్న తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ గోపి రజక , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్,రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్, జిల్లా యూత్ అధ్యక్షులు పొలాస సాయి కుమార్ ,కల్లకుంట బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.





# త్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని

భూబాధితులు రాస్తారోకోలు

**సంస్థాన్ నారాయణపురం,సెప్టెంబర్ 17(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం, మండలంలో త్రిపుల్ ఆర్ అలైన్మెంట్ మార్చాలని నిర్వాసిత రైతులు ఆందోళనకు దిగారు. పుట్టపాక దేవి రెడ్డి బంగ్లా, గుడిమల్కాపురం, చిమిరియాల గ్రామాల భూబాధితులు రాస్తారోకోలు నిర్వహించారు. పాత అలైన్మెంట్ ప్రకారమే రోడ్డును ఏర్పాటు చేయాలని ప్రైవేట్ కంపెనీదారుల ప్రయోజనాల కోసమే అలైన్మెంట్ మార్చినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అలైన్మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.ఽ

# ఘనంగా ప్రధాని మోదీ పుట్టినరోజు వేడుకలు

కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసిన బీజేపీ అభిమానులు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో భారతదేశ బీజేపీ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గారి జన్మదిన వేడుకలు బస్టాండ్ ఆవరణలో కేక్ కటింగ్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది, అలాగే మహాదేవపూర్ ప్రభుత్వ సామాజిక హాస్పిటల్ లో హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ విద్యావతి మేడంతో కలిసి రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేశారు, అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోదీ 74 ఏళ్ళను పూర్తిచేసుకొని 75 వసంతంలోకి అడుగుపెడుతున్నారని, మోదీ 2001 నుండి 2014 వరకు 13 ఏళ్లు గుజరాత్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా, 2014 నుండి ఇప్పటి వరకు వరుసగా 11 ఏళ్లుగా భారతదేశ ప్రధానమంత్రిగా పనిచేసారని, అలాగే భారతదేశానికి ఎక్కువ కాలం పనిచేసిన రెండో ప్రధానమంత్రిగా ఆయన ఎన్నో ఘనతలు సాధించారాని 2024 లో మూడో సారి దేశానికీ నాయకత్వం వహించడం భారతదేశ ప్రజల అదృష్టమని, ప్రపంచంలోని ప్రధాన ఆర్థిక వ్యవస్థలెన్నో క్లిష్టస్తున్న సమయంలో, దేశానికి ప్రధానిగా పటిష్టమైన నాయకత్వం వహిస్తున్నారని, దృడమైన స్తూల ఆర్థిక మూలదారాలతో భారత్ ప్రపంచంలోనే అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతుందని, ఈ సందర్భంగా మోదీ ఆయురారోగ్యాలతో దేశాన్ని ఇలాగే ముందుకు నడపాలని





కోరుకుంటున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్, మండల ప్రధాన కార్యదర్శులు బల్ల శ్రావణ్ కుమార్, లింగంపల్లి వంశీదర్ రావు, కోశాధికారి ఉదారి పూర్ణచేందర్, కార్యదర్శి సంతోష్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు ఓడేటి బాలిరెడ్డి, మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య, దాడిగేలా వెంకటేష్, కొక్కు రాకేష్,పోత మనోజ్,పోచం,సంజయ్, సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు,

# బీజేపీ ఆధ్వర్యంలో తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు



జండా ఆవిష్కరించిన రాంశెట్టి మనోజ్


**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17తెలంగాణా విమోచన దినోత్సవం సందర్భంగా మహాదేవపూర్ బీజేపీ మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్ బీజేపీ జాతీయ పతాక%శీ% ఆవిష్కరించడం జరిగింది. అనంతరం మనోజ్ మాట్లాడుతూ రజాకార్ల అకృత్యలకు గోరి కట్టిన రోజు అని , నిరంకుశ నిజాం పరిపాలనకు చరమగీతం పడిన రోజని, దొరల గాడిల్లోని బానిసత్వానికి సమాధి కట్టిన రోజని, లక్షలాది ప్రజల గుండెల్లో వెలుగులు నింపిన రోజని, మువ్వన్నెల జెండా నీడలో స్వేచ్ఛ వాయువు పీల్చిన రోజని, సర్దార్ వల్లభాయ్ పటేల్ సాహసాన్ని, అమరవీరుల త్యాగాన్ని స్మరించుకునే చారిత్రాత్మక రోజని ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రాంశెట్టి మనోజ్,మండల ప్రధాన కార్యదర్శులు లింగంపల్లి వంశీదర్ రావు, బల్ల శ్రావణ్,మండల కోశాధికారి ఉదారి పూర్ణచేందర్,కార్యదర్శి బంధుగుల సంతోష్, కిసాన్ మోర్చ మండల అధ్యక్షులు ఓడేటి బాలిరెడ్డి, మండల నాయకులు కన్నెబోయిన ఐలయ్య,దాడిగేలా వెంకటేష్,కొక్కు రాకేష్,పోత మనోజ్,దుర్గం పోచం, నేన్నాల రాకేష్,ఏబీవీపీ నాయకులు పేట సాయి, కార్యకర్తలు పాల్గొన్నారు,

# ప్రధాని మోదీ పుట్టిన రోజు సందర్భంగా యోగా చిన్నారులతో వేడుకలు

చిన్నారులలో యోగా ఆవశ్యకతను చాటి చెప్పిన సంతోష్ గౌడ్

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ )** రాజేంద్రనగర్ సర్కిల్ మైలర్ దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని సాయిబాబా నగర్‌లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు సంతోష్ గౌడ్ మరియు యోగా గురువు మందీప్ కౌర్ ఆధ్వర్యంలో యోగ చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి, మోదీ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సంతోష్ గౌడ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ సేవా తపన, దేశ అభివృద్ధికి చేస్తున్న కృషి అందరికీ ఆదర్శనీయమైనది. చిన్నారులు ఆరోగ్యంగా, క్రమశిక్షణతో పెరగాలని, యోగా వంటి మంచి అలవాట్లు వారిని ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తాయి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ గౌడ్, మందీప్ కౌర్, భరత్, విజయ్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు...





## ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కిస్మత్‌పూర్‌కు చెందిన ఇద్దరికి స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఆర్థిక సాయం అందజేశారు. ఇందులో భాగంగా, అనారోగ్యంతో బాధపడుతున్న పాండుకు రూ. 5 లక్షల ఎల్‌ఓసీ ని, మరొక లబ్ధిదారుడు భానుప్రసాద్‌కు రూ. 60 వేల చెక్కును ఆయన స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ బుర్ర మహేందర్ గౌడ్, సురేష్ గౌడ్, సంగారెడ్డి, టిల్లు, రాజు, అజయ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఆర్థిక సాయం పొందిన పాండు, భానుప్రసాద్‌లు ఎమ్మెల్యేకు, ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.....

## తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకావిష్కరణ



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని, శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ బీరప్పగుడి వద్ద జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. తెలంగాణ విమోచన చరిత్రను స్మరించుకుంటూ, ఆ కాలంలో రైతులు, మహిళలు, ప్రజలు నిఖార్సైన ధైర్యంతో నిజాం దోపిడీ, అణచివేతలకు ఎదిరించి పోరాడిన త్యాగాలను గుర్తుచేసుకున్నారు. నిజాం పాలనలోని అన్యాయాలు, పీడనలు, సాయుధ దళాల అణచివేతకు వ్యతిరేకంగా తెలంగాణ ప్రజలు చేసిన ఉద్యమం ఫలితంగానే ఈ నేల విముక్తి పొందిందని బీజేపీ మాజీ అధ్యక్షులు రాజు శెట్టి కురుమ పేర్కొన్నారు. ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసి, అమర వీరుల త్యాగాలను నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ నేతలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరం ఏర్పాటు

### ప్రధాని జన్మదిన పురస్కరించుకుని రక్తదాన శిబిరం




**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణ కేంద్రం లో తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ బీజేపీ చిట్యాల పట్టణ అధ్యక్షులు గుండాల నరేష్ గౌడ్ అనంతరం భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 75 వ జన్మదినం సందర్బంగా చిట్యాల పట్టణ కేంద్రం లో రక్తాదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. చిట్యాల టౌన్ మండలం రామన్నపేట నార్కట్పల్లి బీజేపీ నాయకులు కార్యాకర్తలు రక్తా దానం చేయడం జరిగింది.బీజేపీ నాయకులు నకిరేకంటి మొగులయ్య , మైల నర్సింహా ,పాల్వాయి భాస్కర్ రావు ,మాస శ్రీనివాస్ , కన్నీబోయన మహాలింగం పీక వెంకన్న ,శ్రీనివాస్ ,బండ మధుకర్, కూరెళ్ల శ్రీను ,పొట్లపల్లి నర్సింహా, పల్లె వెంకన్న బీజేపీ చిట్యాల రామన్నపేట నార్కట్పల్లి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# హైదరాబాద్ నిజాంను , రజాకార్లను తరిమి కొట్టిన వీరులకు వందనం

### హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ ...

**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** తెలంగాణ విమోచన దినోత్సవం పురస్కరించుకొని, హఫీజ్‌పేట్ డివిజన్, హఫీజ్ పేట్ గ్రామం చౌరస్తాలో హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ , మరియు హుడా కాలనీ లో బీజేపీ నాయకులు సత్యనారాయణ రాజు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి , హైదరాబాద్ నిజాంను , రజాకార్లను తరిమి కొట్టే అంతవరకు వీరోచిత పోరాటం చేసిన వీరులను స్మరించుకుంటూ విమోచన దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ బీజేపీ అధ్యక్షులు కైతాపురం జితేందర్ మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో , నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ విమోచన దినోత్సవం అధికారికంగా నిర్వహించక పోవడం తెలంగాణ ప్రజలను అవమానించడమే , బీఆర్ఎస్ , కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం ఎంఐఎం నాయకులకు వత్తాసు పలకడం, మైనారిటీ నాయకులకు భయపడి తెలంగాణ విమోచన దినోత్సవం జరపడం లేదు, రాష్ట్రంలో రానున్న బీజేపీ ప్రభుత్వంలో తప్పక అధికారికంగా నిర్వహిస్తుంది అని వారు



అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ డివిజన్ సేవా పక్షం కన్వీనర్ , బీజేపీ జిల్లా మాజీ అధికార ప్రతినిధి అజిత్ సేనాపతి , బిజెపి సీనియర్ నాయకులు రమణయ్య ,బిజెపి రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్,డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు , ప్రసాద్ పాత్రో , ప్రధాన కార్యదర్శి రాజు ,బీజేపీ నాయకులు సురేష్ , శ్రీనివాస్, నర్సింహ యాదవ్, రాజు యాదవ్, మహేష్ గౌడ్ , మల్లేష్ , రామచంద్ర యాదవ్, రామ్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.

## బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్యాలయంలో బుధవారం ఉదయం 8.00 గంటలకు తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రత్యేక అధికారి పి. శ్రీధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా, మున్సిపల్ కమీషనర్ బి. శరత్ చంద్ర మాట్లాడుతూ తెలంగాణ సాధనలో జరిగిన ఉద్యమ పోరాటాల గురించి వివరించారు. ఈ పోరాటాల స్ఫూర్తితోనే నేడు ప్రజల పాలన సాధ్యమైందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డి. చంద్రశేఖర్ రెడ్డి, డీవైఈఈ జి. యాదయ్య, ఆర్ఓ శివకుమార్, జేఏఓ ఎం. స్వాతి , వివిధ పార్టీల నాయకులు, వివిధ కాలనీల అసోసియేషన్ ప్రెసిడెంట్లు, నగర పాలక సంస్థ అధికారులు, సూపర్ వైజర్లు, సెక్షన్ అసిస్టెంట్లు, వార్డు అధికారులు, బీసీలు, డీఈఓలు, డబ్ల్యూఎల్ లు, ఆర్పీలు, శానిటరీ జవాన్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అమ్మవారి నవరాత్రి ఉత్సవాల కరపత్రాల ఆవిష్కరణ

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో ఈనెల 22 నుండి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ మేరకు ఉత్సవాల కరపత్రాలను నకిరేకల్ లో బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం దేవస్థానం పాలకవర్గంతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, రుద్రారపు లింగస్వామి, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్ పాల్గొన్నారు.



## డివిజన్ స్థాయి క్రీడా పోటీలకు ఆక్స్ఫర్డ్ విద్యార్థులు



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** ఈరోజు, రేపు (18, 19 తేదీలలో)నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో జరిగే ఎస్ జి ఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్) డివిజన్ స్థాయి క్రీడల్లో భాగంగా కబడ్డీ, వాలీబాల్ క్రీడలకు గాను నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణానికి చెందిన ఆక్స్ఫర్డ్ స్కూల్ విద్యార్థులు 9 మంది ఎంపికయ్యారు. గత నెల 25, 26 తేదీలలో మండలంలోని పెద్ద కాపర్తి హైస్కూల్లో నిర్వహించిన మండల స్థాయి క్రీడల పోటీలు మరియు ఎంపిక ప్రక్రియలో విద్యార్థులు డివిజన్ స్థాయికి ఎంపికయ్యారు. అండర్ 17 కబడ్డీ క్రీడలో బాలికల విభాగంలో చేకూరి శ్రావ్య, పోలేపల్లి శ్రీవల్లి, నమ్రత లు ఎంపిక కాగా ,అండర్ 14 కబడ్డీ క్రీడలో బత్తుల నిహారిక, పి ఐశ్వర్య, పోలేపల్లి వర్షిత లు ఎంపికయ్యారు. అండర్ 17 బాలుర విభాగంలో పొట్లపల్లి మణికంఠ, షేక్ రహీద్ అన్వర్ లు ఎంపికయ్యారు. వాలీబాల్ క్రీడలో అండర్ 14 బాలుర విభాగంలో గుండెబోయిన సాయి ప్రణీత్ ఎంపికయ్యారు. డివిజన్ స్థాయికి ఎంపికైన క్రీడాకారులను పాఠశాల కరస్పాండెంట్ పెద్ది నరేందర్ అభినందనలు తెలియజేశారు. డివిజన్ స్థాయి క్రీడల్లో విద్యార్థులు రాణించాలని ఆయన ఆకాక్షించారు.

## కూకట్ పల్లి లో ఓ వ్యక్తి ఆత్మహత్య

### ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** ఆర్థిక ఇబ్బందులతో ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం కూకట్ పల్లి బీజేపీ ఆఫీస్ రోడ్ లో నివాసం ఉంటున్న దొడ్డపునేని రాజేష్ (35) కల్ట్ ఫిట్ లో మేనేజర్ గా పని చేస్తున్నారు. మంగళవారం రాత్రి ఇంట్లో అందరూ కలిసి భోజనాలు చేసేటప్పుడు ఆర్థిక ఇబ్బందుల గురించి బాధ పడుతూ గదిలోకి వెళ్లి పడుకుంటానని తలుపు వేసుకున్నాడు. చుట్టూ పక్కల వారి సహాయంతో దగ్గర లో ఉన్న అనన్య ఆసుపత్రి కి చికిత్స నిమిత్తం తీసుకెళ్లగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకుని ఉంటాడని భార్య అనూష ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయం

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలవడం ఖాయం అని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ కార్పొరేటర్లతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ రాబోయే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ ముందుకెళ్లాలని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పరిచిన తర్వాత ఎటువంటి విధ్వంసాలు జరిగాయి, అభివృద్ధి ఏ విధంగా కుంటుపడిందో ప్రజలకు చెప్పే బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఇప్పటికే ప్రజలు మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ సతీష్ అరోరా, కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, మహేశ్వరి శ్రీహరి, సభిహ గౌసుద్దీన్, శిరీష్ బాబురావు, మాజీ కార్పొరేటర్లు తూము శ్రావణ్ కుమార్, పగుడాల బాబురావు, మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసిద్దీన్, ఎర్రగడ్డ డివిజన్ అధ్యక్షులు సంజీవ్, జనరల్ సెక్రటరీ షరీఫ్ పాల్గొన్నారు.

# కూకట్ పల్లి లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు చేస్తున్నారు

కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలు కూకట్ పల్లి అసెంబ్లీ భాజపా కార్యాలయం వద్ద కన్వీనర్ శ్రీకర్ రావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బిజెపి సీనియర్ నాయకులు ఎన్.సూర్యప్రకాష్ జాతీయ జెండాను ఎగురవేసి అందరికీ తెలంగాణ విమోచన దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన కూకట్ పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జీ మాధవరం కాంతారావు మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటికీ తెలంగాణ ప్రాంతం మాత్రం నిజాం నిరంకుశ పాలనలో కొనసాగేదనీ, నాటి కేంద్ర హోంశాఖ మంత్రి ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో 1948 సెప్టెంబర్ 17న నిజాం నిరంకుశ పాలన నుండి తెలంగాణకు విముక్తి కలిగిందన్నారు. విమోచన దినోత్సవాన్ని పలు రకాల పేర్లతో నాడు బీఆర్ఎస్, నేడు కాంగ్రెస్ ప్రభుత్వాలు చరిత్రను వక్రీకరిస్తూ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి వారిని తెలంగాణ సమాజం క్షమించదని ఈ సందర్భంగా కాంతారావు వ్యాఖ్యానించారు. ఇక వాజపేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన విగ్రహ ఆవిష్కరణకు హైదరాబాద్ కు విచ్చేసిన భాజపా జాతీయ నాయకత్వానికి ఘనస్వాగతం తెలిపారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ విమోచన దినోత్సవ వేడుకలకు బయలుదేరారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సూర్యారావు, రాజేశ్వరరావు, దేశబత్తుల సుధరవి, బిజెపి నాయకులు మల్లేష్, వినోద్, పవన్, రమేష్, సూరిబాబు, సీతారాం, శేఖర్, గోపి, సూరిబాబు, శేఖర్, శీను, ప్రేమ్ చారీ తదితరులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాలు కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తా



రూ.45 లక్షల నిధులతో కమ్యూనిటీ హాల్ పై అదనపు అంతస్తు నిర్మాణ పనులను ప్రారంభించిన కార్పొరేటర్

**బాలానగర్, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతే నగర్ డివిజన్ పరిధిలోని పిట్టల బస్తీలో కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ.45 లక్షల నిధులతో పిట్టల బస్తీ వాసుల కోరిక మేరకు బుధవారం స్థానికులతో కలిసి కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగ్గా కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ మాట్లాడుతూ పిట్టల బస్తీలో ఎస్టీ నిధుల కింద రూ.90 లక్షల తో పిట్టల బస్తీ వారి కోసం స్మశాన వాటికను, రోడ్లను అదేవిధంగా కమ్యూనిటీ హాల్ అదనపు అంతస్తు నిర్మించుట కొరకు భూమి పూజ కార్యక్రమం చేపట్టమని అన్నారు. అనంతరం గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న యువత కొరకు జిమ్ ను కూడా అతి త్వరలో అందుబాటులోకి తీసుకొస్తామని యువతకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్టల సంఘం రాష్ట్ర అధ్యక్షులు గోపి, జైపాల్, జయమ్మ, బబ్లు, గణేష్, సుధాకర్, కంచి బిక్షపతి, గంగరాజు, కుక్కల రాము, బాగయ్య, రామ గౌడ్, సురేందర్ తదితర్లులు పాల్గొన్నారు.



## శ్రీ విశ్వకర్మ యజ్ఞ మహోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్..

**శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :** శేరిలింగంపల్లి డివిజన్ లోగల పాపిరెడ్డి కాలనీలోని శ్రీ గాయత్రీ విశ్వకర్మ శివాలయ కమిటీ వారి ఆధ్వర్యంలో విశ్వకర్మ భగవానుని శ్రీ యజ్ఞమహోత్సవములో శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... ఆలయ ఆవరణలో అసంపూర్తిగా ఉన్న కమిటీ హాల్ పనులను సంబంధిత అధికారులతో చర్చించి సాధ్యమైనంత త్వరలో ప్రారంభించి పూర్తిచేయిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గాయత్రి విశ్వకర్మ దేవాలయ కమిటీ అధ్యక్షురాలు రమాదేవి, అధ్యక్షులు రాజేశ్వర చారి, ఫౌండర్స్ రాజేష్ చారీ, భీష్మ చారీ, ఉపాధ్యక్షులు నరసింహ చారీ, ఆశా కుమారి, శ్రీకాంత్ చారీ, నాగాబ్రహ్మం, సలహాదారులు నాగేశ్వరావు, ప్రధాన కార్యదర్శి రాములు చారీ, సత్యనారాయణ, భరత్ కుమార్ చారీ, సాయికృష్ణ, కోటయ్య, కళ్యాణి, కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# బుగ్గమ్మ కుటుంబాన్ని పరామర్శించిన

యువశక్తి యువజన సంఘం సభ్యులు

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన బొప్పని బుగ్గమ్మ గత కొద్ది రోజుల క్రితం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న యువశక్తి యువజన సంఘం పాలకవర్గ సభ్యులు ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ సందర్భంగా సంఘం సలహాదారులు నిమ్మనగోటి శ్రీనివాసు బుగ్గమ్మ కుటుంబ సభ్యులకు 50కేజీ ల బియ్యం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో యువశక్తి యువజన సంఘం అధ్యక్షులు నరేష్, ఉపాధ్యక్షులు ఇబ్రహీం,కార్యనిర్వాహక అధ్యక్షులు వెంకన్న,కార్యదర్శి ప్రవీణ్, కోశాధికారి శ్రీను,ఉపేందర్,వార్డు నాయకులు దాసరి నరసింహ, తీగల శివ, దాసరి వెంకన్న,గండమల్ల శంకర్, యువశక్తి యువజన సంఘం సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



# సర్దార్ వల్లభభాయ్ పటేల్ లేకపోతే హైదరాబాద్ సంస్థానం పాకిస్తాన్ లో విలీనం అయ్యేది – బిజెపి మండల అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్

### ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు వేడుకలు

**సంస్థాన్ నారాయణపురం, సెప్టెంబర్ 17(క్రైమ్ మిర్రర్):** సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకొని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని మండల పార్టీ కార్యాలయం ముందు పార్టీ అధ్యక్షులు సుర్వి రాజు గౌడ్ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరించడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశానికి 1947 ఆగస్టు 15వ తారీఖున స్వాతంత్రం వచ్చినా! నిజాం కబంద హస్తాలలోని హైదరాబాద్ సంస్థానం భారత యూనియన్ లో విలీనం కాలేదు ఆనాటి భారత ప్రభుత్వం హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయమని నిజాంను ఆదేశించగా! దానికి సమాధానంగా నిజాం చివరి రాజైన మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ హైదరాబాద్ సంస్థానం పూర్తి స్వతంత్ర దేశంగా ఉంటుందని, అంత అవసరమైతే ఈ సంస్థానాన్ని పాకిస్థాన్లోనైనా విలీనం చేస్తాను కానీ భారతదేశంలో ఎట్టి పరిస్థితుల్లో కలపబోనని తేల్చి చెప్పడంతో ఆనాటి కేంద్ర హోం శాఖ మంత్రి సర్దార్ వల్లభ భాయ్ పటేల్ ఆపరేషన్ పోలో నిర్వహించి 1948 సెప్టెంబర్ 17 నాడు దాదాపు 13 నెలల తర్వాత హైదరాబాద్ సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేసుకోవడం జరిగింది. అప్పుడు మాత్రమే ఇక్కడి ప్రజలు పీడితులుగా నిజాం నిరంకుశత్వాన్ని అనుభవిస్తూ ఎన్నో ఇబ్బందులకు గురవుతున్న హైదరాబాద్ సంస్థాన ప్రజలకు నిజమైన స్వేచ్ఛ స్వాతంత్రాలు లభించినాయని ఆయన అన్నారు,అనంతరం భారత యుగపురుషుడు,భరతమాత ముద్దుబిడ్డ, ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని విశ్వ గురువుగా నిలబెడుతూ ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం గోధుమపిండికి కూడా గతి లేని పాకిస్తాన్ తో తలబడే



పరిస్థితిలో ఉన్న దేశాన్ని ఇవాళ అగ్రరాజ్యమైన అమెరికాను సైతం తన పరిపాలనాదక్షతతో ప్రపంచ దేశాల మద్దతుతో అగ్రరాజ్యం అమెరికాను గడగడలాడిస్తూ పరిపాలన చేస్తున్నటువంటి మన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ పుట్టినరోజు సందర్భంగా మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాలోని రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు దాసోజు వెంకటాచారి జిల్లా నాయకులు భాస్కర నరసింహ వంగరి రఘు సంపతి సుధాకర్ రెడ్డి ఎలిజాల శీను బూస శీను ఊడుగు నాగరాజు గౌడ్ బద్దం యాదయ్య గౌడ్ గూడూరు మంజునాథ్ రెడ్డి సుర్వి లింగస్వామి గౌడ్ పాలకుర్ల లింగస్వామి గౌడ్ అచ్చిని రవి అంతటి శ్రీనివాస్ గౌడ్ అచ్చిని ప్రవీణ్ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా తెలంగాణ రాష్ట్ర విమోచక దినోత్సవ వేడుకలు

### అంగరంగ వైభవంగా జరుపుకున్న జనసేన నాయకులు

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** జనసేన పార్టీ రాష్ట్ర నాయకుల ఆధ్వర్యంలో కూకట్ పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ జనసేన ఇన్చార్జ్ నేమూరి శంకర్ గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ ప్రెసిడెంట్ రాధారం రాజలింగం, కూకట్ పల్లి ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, వీర మహిళా నాయకురాలు కావ్య మండపాక జాతీయ జెండా ఆవిష్కరించి మిఠాయిలు పంచుకొని జన శ్రేణుల సమక్షంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి నేమూరి శంకర్ గౌడ్ మాట్లాడుతూ సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవాన్ని సెలవు దినంగా ప్రకటించాలని జనసేన తరుపున ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వివిధ నియోజకవర్గం ఇంచార్జ్ లు, గ్రేటర్ హైదరాబాద్ జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ విశ్వకర్మ జయంతి వేడుకలు

### ప్రత్యేక పూజలు నిర్వహించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** శ్రీవిశ్వకర్మ భగవానుని జయంతి ఉత్సవాలు బుధవారం కెపిహెచ్బి కాలనీ రమ్య గ్రౌండ్ దగ్గరలోని వీరబ్రహ్మేంద్రస్వామి వారి దేవాలయంలో అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు హోమాలు, మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆలయ పండితులు ఆయనచే భగవాన్ విశ్వకర్మకు కాశీ విశ్వనాధునికి పూజలు నిర్వహింపజేశారు. భక్తులకు నిర్వాహకులు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమానికి నగరవ్యాప్తంగా ఉన్న విశ్వకర్మ సామాజిక భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నిర్వాహకులు పాండురంగ చారి, శ్యాంసుందర్, ఏఎంసీ చైర్మన్ పుష్ప రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఫణీంద్ర, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు ప్రవీణ్, శివ చౌదరి, వీరబాబు తదితరులు పాల్గొన్నారున్నారు.



# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసులు కమ్యూనిస్టులే

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 17(క్రైమ్ మిర్రర్):** భూమికోసం, భుక్తి కోసం కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం దొరలకు, జాగిర్దారులకు, నిజాంప్రభువు ప్యూడల్ పాలనకు వ్యతిరేకంగా భూమి పంచాలనీ, సబ్బండకులాలు వెట్టిచాకిరీ నుండి విముక్తి కావాలనీ, మహిళలపై లైంగికదాడులు అంతం కావాలనీ రాచరిక విముక్తి కోసం సాగిన మహత్తర తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటపు వారసులు కమ్యూనిస్టులేనని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మ తెలిపారు. బుధవారం పోచంపల్లి మండలం పిల్లాయపల్లి గ్రామంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా కల్లెం వీరారెడ్డి, బీరెడ్డి రాంరెడ్డి, కొమ్ము వెంకయ్య, కొమ్మన పెంటయ్య, వడ్ల యాదగిరి, గోశిక వెంకటయ్య, చింతపట్ల మల్లయ్య స్మారక స్థూపానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ ఈ పోరాటంలో పదిలక్షల ఎకరాల భూమి పేదలకు పంచబడిందని, 3000 గ్రామాలలో ప్రజలు విముక్తి చెందారని, గ్రామ స్వరాజ్యాలు ఏర్పడ్డాయని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఈపోరాటం ప్రశంసలందుకున్నదని తెలిపారు. ఈ ప్రభావంతోనే స్వతంత్ర భారత దేశంలో అనేక కౌలుదారీ చట్టాలు, భూ సంస్కరణలు చట్టం తీసుకురావడం పాలకవర్గాలకు తప్పనిసరి అయిందని అన్నారు. ఇప్పుడు బిజెపి, ఆర్ఎస్ఎస్ నాయకులు సాయిధ పోరాట చరిత్రను ముస్లిం రాజులు దించడానికి హిందువులు పోరాడారని తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. సాయుధ పోరాటంలో అన్ని కులాలు అన్ని మతాల సంబంధించిన ప్రజలు ఐక్యంగా భూస్వాములు, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటాలు నడిపారని చరిత్ర తెలియని బిజెపి, ఆర్ఎస్ఎస్ చరిత్రని వక్రీకరిస్తున్నారని ఉన్నారు. ఈ



మతోన్మాద బిజెపి తప్పులను ప్రజలు తిప్పి కొట్టాలని నర్సింహ పిలుపునిచ్చారు. సిపిఎం డివిజన్ మాజీ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు అనేక భూ పోరాటాలు నడిపి పేదలకు భూమి పంచారని, అందరికీ చదువు రావాలని ఉద్దేశంతో రాత్రి పాఠశాలలు పెట్టి ప్రజలను చైతన్యవంతం చేశారని, కులవివక్ష సామాజిక అనిచివేతకు వ్యతిరేకంగా వెట్టిచాకిరి రూపుమాపడం కోసం తమ ప్రాణాలను కూడా తృణప్రాయంగా అర్పించారని చెప్పారు. వారి యొక్క స్ఫూర్తిని కొనసాగిస్తూ మరో మారు భూ పోరాటాలను ప్రజలు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు గడ్డం వెంకటేష్, మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, ప్రసాదం విష్ణు, అందెల జ్యోతి, శాఖ కార్యదర్శి పత్తి భిక్షపతి, గ్రామ నాయకులు బాత్క భిక్షపతి, నర్సింహ, పగిళ్ల మల్లారెడ్డి, కంజర్ల అశోక్, అందెల అశోక్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవం

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవ్ పూర్ మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో బుధవారం విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలను విశ్వబ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ భగవానునికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో మంగళ హారతులతో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం పంచ వృత్తులకు సంబంధించిన పంచవర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పురోహితులు చీర్లవంచ రమేష్ ఆచార్యులు, వంగల శ్రీనివాస్ ఆచార్యులు, వెంకటేశ్వర్లు ఆచార్యులు భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు పోలోజు వెంకటేశ్వర్లు చారి, విజయగిరి దేవేందర్ చారి, పూసాల నాగయ్య



చారి, పూసల వెంకటస్వామి, ఆరెందల రమేష్ చారి, శ్రీనివాస్ చారి, కొత్తబట్ల సత్యనారాయణ చారి, ఠాగూర్ రమేష్ సింగ్, శ్రావణ్ చారి, సందీప్ చారి, మనోహర్, సుదర్శన్, మడిపోజు బ్రహ్మచారి, శివ, కూరతోట కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యములో తెలంగాణ విమోచన దినోత్సవం

ప్రధాని మోదీ పుట్టిన రోజు వేడుకలు



**మునుగోడు క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** మునుగోడులో బీజేపీ ఆధ్వర్యములో తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య జాతీయ పతాకాన్ని ఎగురవేశారు..అంబేద్కర్ చౌరస్తాలో ప్రధాని మోదీ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి,ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.రాష్ట్ర,జిల్లా,మండల నాయకులు పాల్గొన్నారు.

## సుంకిశాల లో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నిజాం పాలన నుండి 1948 సెప్టెంబర్ 17 రోజున తెలంగాణ విముక్తి పొందిన సందర్భంగా తెలంగాణ విమోచన దినోత్సవం నాంపల్లి మండలంలోని సుంకిశాల గ్రామంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు మాద లచ్చయ్య , అందుగుల వెంకటయ్య, యాదవ్ సంగం అధ్యక్షులు ఎడమ మల్లేష్ యాదవ్, కలకొండ వెంకటయ్య, బుడిగ పాక లక్ష్మయ్య, కలకొండ బాబు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా ప్రధాని మోడీ జన్మదిన వేడుకలు



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** భాజపా మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో భారత ప్రధాని నరేంద్రమోడీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు అనంతరం ప్రభుత్వ దావాఖానాలో రోగులకు పండ్లు బ్రెడ్, పంచి పెట్టారు. ఈనాటి కార్యక్రమంలో భాజపా మండల అధ్యక్షులు బోల్క కోమరయ్య, తుంగతుర్తి అసంబ్లీ కన్వీనర్ కాపా రవి కుమార్ ,జిల్లా బీజేపీ పార్టీ కౌన్సిల్ మెంబర్ మద్ది సంజీవరెడ్డి,మాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి.సింగిల్ విండో డైరెక్టర్ మాతంగి వెంకన్న,ఉడుగుల దశరథ,మారగాని ముత్తయ్య. ,ఇమ్మిరెడ్డి వెంకటరెడ్డి,జక్కుల ఉప్పలయ్య.ఉమేష్.వీరబాబు బీజేపీ సోషల్ మీడియా మధు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా టోకెన్ల కోసం రైతులు ధర్నా



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** యూరియా కోసం రైతులకు తిప్పలు తప్పడం లేదు. ఒక యూరియా బస్తా కోసం రాత్రంతా పిఏసీఎస్ వద్ద పడిగాపులు కాసిన యూరియా బస్తా దొరకకపోవడంతో అన్నదాతలు ఆగ్రహించారు. బుధవారం టోకెన్ల కోసం నిల్చున్న రైతులకు నిరాశ ఎదురవడంతో మరోసారి సూర్యాపేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై కూర్చొని ధర్నాకు దిగారు. టోకెన్లు ఇచ్చి యూరియాను అందజేయకపోతే చావే చరణ్యమంటూ నినాదాలు చేశారు. రైతులు ధర్నాకు చేస్తున్న సమయంలో వర్షం రావడంతో తడుస్తూ ధర్నాలు కొనసాగించారు. రైతుల ధర్నాతో వాహనాలు భారిగా రెండు వైపులా నిలిచిపోయాయి. రైతులకు సరిపడా యూరియాను సరఫరా చేసి పంటలను ఆదుకోవాలని పలు రాజకీయ పక్షాలు రైతులు డిమాండ్ చేశారు.

## ఘనంగా శ్రీ సీతారామ చంద్రస్వామి తిరు కళ్యాణమహోత్సవం

స్వామివారి కళ్యాణంలో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో పునర్వసు నక్షత్రం సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామివారి తిరు కళ్యాణమహోత్సవం సందర్భంగా టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి బండి రమేష్ పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణ అధికారి అంజయ్య బండి రమేష్ ను శాలువాతో సత్కరించారు. స్వామివారి కల్యాణంలో ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, ఆలయ కమిటీ సభ్యులు మేకల సుదర్శన్, ఏ ఎం సి చైర్మన్ పుష్పరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షులు మేకల రమేష్, తూము సంతోష్, ఫతేనగర్ డివిజన్ అధ్యక్షులు కుక్కల రమేష్, గాదె శివ చౌదరి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.ద

## విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉంది

బాలానగర్ మండల విద్య అధికారి హరిచంద్

**బాలానగర్, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దే బాధ్యత ఉపాధ్యాయులపైనే ఉందని బాలానగర్ మండల విద్య అధికారి హరి చందర్ పేర్కొన్నారు. బాలానగర్ మండలం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మండల స్థాయిలో 14 మంది ఉత్తమ ఉపాధ్యాయులను బాలానగర్ మండల విద్యాధికారి హరిచంద్ వారిని ఘనంగా సత్కరించారు. ప్రత్యేకించి ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రైవేట్ ఉపాధ్యాయులను కూడా సన్మానించి వారికి మెమొంటోలను అందజేశారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి హరిచంద్ర మాట్లాడుతూ సమాజంలోని ప్రతి వ్యక్తిని తీర్చిదిద్దే వృత్తి ఉపాధ్యాయ వృత్తే నని, అలాంటి ఉపాధ్యాయులను సత్కరించడం తమకు దక్కిన అపూర్వ గౌరవమని అన్నారు. ప్రస్తుత కాలంలో మారుతున్న తల్లిదండ్రుల ధోరణిలు ఆందోళనకు గురిచేస్తున్నాయన్నారు. గతంలో విద్యార్థులను అన్ని విధాలుగా తీర్చిదిద్దేందుకు అవసరమైతే దండించేవారని తన చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కానీ నేడు పిల్లలను ఏమాత్రం దండించిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం ఆందోళన కలిగించే విషయం అన్నారు. విద్యార్థులను సన్మార్గంలో నడిపించే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్న విషయాన్ని అందరూ గుర్తిస్తే మంచిదని హితవు పలికారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ జ్యోతి, బాబు రావు, అవార్డు గ్రహీత ఉపాధ్యాయులు, వివిధ సంఘ నాయకులు, ప్రైవేట్ స్కూల్స్ సంఘ నాయకులు,మిస్ కోర్డినేటర్, క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ పాల్గొన్నారు.



# సి ఐ టి యు నాంపల్లి మండల కన్వీనర్ గా ఏదుళ్ళ సునీత



**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** మండల కేంద్రంలో శనివారం నిర్వహించిన సిఐటియు మండల జనరల్ బాడీ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు చిన్న పాక లక్ష్మీనారాయణ నాంపల్లి మండల సిఐటియు కన్వీనర్ గా ఏదుళ్ళ సునీత ని ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్ గా ఎంపికైన ఏదుళ్ళ సునీత మాట్లాడుతూ సిఐటియు నల్లగొండ జిల్లా కమిటీ నా బాధ్యత పనిని గుర్తించి నన్ను నాంపల్లి మండల కన్వీనర్ గా ప్రకటించినందుకు జిల్లా కమిటీ మండల కమిటీకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సిఐటియు మండలంలో కార్మిక వర్గ సమస్యలపై అన్ని రంగాల కార్మికుల్ని ఐక్యం చేసి ఉద్యమాలకు సిద్ధం చేస్తానని సి ఐ టి యు బలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆమె అన్నారు. మరో 24 మంది కమిటీ సభ్యులతో కమిటీ ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, జిపి కార్మికుల సంఘం మండల నాయకులు నాంపల్లి నరేష్, భవణ నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు రేవెల్లి యాదయ్య, నాంపల్లి శ్రీనివాస్, జిపి కార్మికులు మరియమ్మ, ఆశ వర్కర్లు లలిత, శంకరమ్మ, సైదమ్మ, అనిత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ వియోచన దినోత్సవ వేడుకలు...



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** ప్రజాపాలన దినోత్సవం సందర్భంగా మాదాపూర్ లో నీ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మాదాపూర్ లో నిజాం పాలకుల నుంచి విముక్తి పొంది విశాల భారత దేశంలో విలీనమైన విమోచన దినోత్సవం ఐక్యత ను ప్రతి బింబించే తెలంగాణ వియోచన దినోత్సవ పురస్కరించుకొని విలీనానికి కారకులైన భారత దేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ స్మరించుకుంటూ పిల్లల లో నవ తెలంగాణ విద్య ద్వారా నే సాధ్యం అని ఉత్తేజితులనుచేయడం జరిగింది అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోహన్ రావు ఈ సందర్భంగా తెలియజేశారు. జాతీయ పతాక ఆవిష్కరణ గావించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుధారాణి, లీలా దేవి, బాల మణి, రాజ గోపాల్ రెడ్డి, ప్రసాద్, మాధవి, సారిక పాల్గొన్నారు

# మునుగోడులో ఘనంగా ప్రజాపాలన దినోత్సవం

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** ప్రజాపాలన దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల కేంద్రములోనీ ప్రభుత్వ కార్యాలయాల్లో భారతరాజ్యంగా నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్,సర్దార్ వల్లభాయి పటేల్ ల చిత్రపటాలు పూలమాల వేసి,సంబంధిత అధికారులు జాతీయ జెండా ఎగురవేశారు..ఎంపిడిఓ యుగంధర్ రెడ్డి,తహశీల్దార్ నరేష్,ఏఎస్సై హబీబుద్దీన్,మాజీ ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్,పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సాయుధ పోరాట అమరవీరుల స్ఫూర్తితో భూ పోరాటాలను, మతోన్మాద వ్యతిరేక పోరాటాలను ఉధృతం చేద్దాం...

**సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యం.డి జహంగీర్ పిలుపు**

**భువనగిరి, సెప్టెంబర్ 17(క్రైమ్ మిర్రర్):** భూమికోసం, భుక్తి కోసం, పీడిత ప్రజల విముక్తి కోసం నాటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమరులైన అమర వీరుల స్ఫూర్తితో భూమిలేని పేదలకు భూమి కోసం, ప్రజల బతుకులతో చెలగాటమాడుతూ ప్రజలను విభజించుతున్న మతోన్మాదులకు వ్యతిరేకరేకంగా ప్రజలందరూ ఐక్యంగా ఉద్యమాలకు సిద్ధం కావాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి జహంగీర్ పిలుపునిచ్చారు. బుధవారం సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాల్లో భాగంగా భువనగిరి ప్రాంత తెలంగాణ సాయుధ పోరాట యోధుడు అమరజీవి కామ్రేడ్ రావి నారాయణరెడ్డి విగ్రహానికి, స్తూపానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ ఆనాడు కుల మతాలకతీతంగా భూసాములు, జాగిర్దారులు, రజాకార్లకు వ్యతిరేకంగా భూమి, బుక్తి, విముక్తి వెట్టిచాకిరికి వ్యతిరేకంగా దున్నే వాడికి భూమి కావాలని పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయని తెలిపారు. రావి నారాయణరెడ్డి కూడా తనకున్న 500 ఎకరాల భూమిని పేదలకు పంచాడని, సాయుధ పోరాటంలో పేదల పక్షాన పోరాడి ప్రజలకు అండగా నిలిచాడని తెలిపారు. సాయుధ పోరాటం ద్వారా తెలంగాణ ప్రాంతం అన్ని విధాలుగా ఆత్మగౌరవంతో ప్రజలందరూ తల ఎత్తుకొని జీవిస్తున్నారని




తెలిపారు. ఈ పోరాట స్ఫూర్తి ఆనాడు ఎర్రజెండా నాయకత్వంలో కొనసాగిందని చెప్పారు. బిజెపి సాయుధ రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లిం కొట్లాటగా చూపిస్తుందని ఈ కుట్రాలను ప్రజలందరూ అర్థం చేసుకొని తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాటూరి బాలరాజు జిల్లా కమిటీ సభ్యులు దయ్యాల నర్సింహ, గడ్డం వెంకటేష్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గంటపాక శివ, ఈర్లపల్లి ముత్యాలు, సిపిఎం మండల కమిటీ సభ్యులు కళ్లెం లక్ష్మీనరసయ్య, జిట్ట అంజిరెడ్డి, నందనం సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కొల్లూరి సిద్ధిరాజు, నాయకులు సింగిరెడ్డి భూపాల్ రెడ్డి, కంబాలపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# హైదర్ నగర్ లో ఘనంగా విశ్వకర్మజయంతి వేడుకలు

**విశ్వకర్మ చిత్రపటానికి పూజ చేస్తున్న హైదర్ నగర్ విశ్వకర్మ సంఘం సభ్యులు....**



**శేరిలింగంపల్లి క్రైమ్ మిర్రర్ :** ప్రపంచపు తొలి వాస్తు శిల్పి, సృష్టికర్తగా పేరొందిన విశ్వకర్మ భగవానుని జయంతి వేడుకలు బుధవారం హైదర్ నగర్ లో ఘనంగా నిర్వహించారు. స్థానిక హనుమాన్ దేవాలయంలో విశ్వకర్మ చిత్రపటానికి ప్రత్యేక పూజలు చేశారు. ఏ మేరకు అయ్యప్ప విశ్వకర్మ, ప్రభాకర్ విశ్వకర్మ లు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణులకు ప్రభుత్వ పరంగా రావాల్సిన రాయితీలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సంఘం సభ్యులు సునీల్ విశ్వకర్మ, శ్యామ్ విశ్వకర్మ, సురేష్ విశ్వకర్మ, నాగప్ప విశ్వకర్మ, ఓంకార విశ్వకర్మ, బి. అశోక్,మారుతి విశ్వకర్మ, రాజు విశ్వకర్మ, జగన్నాథ్ విశ్వకర్మ, రఘు విశ్వకర్మ, మహదేవ్ విశ్వకర్మ ఏ. అశోక్,తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఓవరం

**కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 17 (క్రైమ్ మిర్రర్) :** నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఓ వరం అని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గం, కేపీహెచ్‌బీ వాస్తవ్యులు నడింపల్లి కనకదుర్గ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుంది. ఆర్థిక స్తోమత లేని కనకదుర్గ భర్త ఎన్.సత్యనారాయణ రాజు కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి ని ఆశ్రయించారు. అనంతరం తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి చొరవతో సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. దరఖాస్తును పరిశీలించిన ప్రభుత్వం రూ. 57,500 లను మంజూరు చేసింది. ఈ చెక్ ను శేరి సతీష్ రెడ్డి తమ క్యాంప్ కార్యాలయంలో సత్యనారాయణ రాజు కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. అనంతరం శేరి సతీష్ రెడ్డి సహాయానికి, ప్రభుత్వానికి సత్యనారాయణ రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 114 డివిజన్ ప్రెసిడెంట్ తమ్మినేని ప్రవీణ్ కుమార్,115 డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, మేకల మైకల్, రేష్మ, రాజు, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, అంజిరెడ్డి, పాల్గొన్నారు.

